దర్వేశిపురంలో ఎమ్మెల్సీ సారయ్య పూజలు



రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

రామగిరి, జూలై 30 : దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని మంగళవారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకుడు నాగోజు మల్లాచారి ఆధ్వర్యంలో అర్చక బృందం పూజ అనంతరం అమ్మవారి సన్మానించి వేద ఆశీర్వచనం చేశారు. అలాగే పానగల్‌లోని ఛాయా, పచ్చల సోమేశ్వరాలను సందర్శించి నల్లగొండలోని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ నివాసానికి వచ్చి వెళ్లారు. ఎమ్మెల్సీ సారయ్య సతీమణిని ఆయన స్వాగతం పలికి అందజేశారు. కార్యక్రమాల్లో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు చెన్నయ్య, రజక అభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడు చిలుకరాజు సతీశ్ తదితరులున్నారు.

అమ్మోరు తల్లిగా రేణుకా ఎల్లమ్మ దర్శనం

ఆషాఢ మాసం పురస్కరించుకుని దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ అమ్మవారు మంగళవారం అమ్మోరు తల్లిగా అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దాంతో భక్తులు పెద్దసంఖ్యలతో తరలివచ్చి దర్శనం చేసుకుని బోనాలు, ఒడి బియ్యం పోశారు.

వాగ్దానాల అమలుకు ఉద్యమాలు : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

రామగిరి, జూలై 30: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుకు ఉద్యమాలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో మంగళవారం నిర్వహించిన పార్టీ జిల్లా కమిటీ, మండల కార్యదర్శుల సంయుక్త సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని విమర్శించారు. బడ్జెట్‌లో జరిగిన అన్యాయంపై పార్లమెంట్‌లో లేవనెత్తే విషయంలో కాంగ్రెస్ నాయకులు విఫలం చెందారని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతు రుణ మాఫీ పూర్తి స్థాయిలో చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బీకార్ మల్లేశ్, బండ శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో బదిలీలు చేపట్టాలి : పీఆర్టీయూ టీఎస్

నిడమనూరులో సభ్యత్వ నమోదులో పాల్గొన్న పీఆర్టీయూ టీఎస్ నాయకులు

నిడమనూరు, జూలై 30 : ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే చేపట్టాలని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. పీఆర్టీయూ టీఎస్ నిడమనూరు జిల్లా పరిషత్, ఆదర్శ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పాంపాటి శ్రీనివాస్, మంత్రాల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు జానారెడ్డి, జీహెచ్ఎం లు లావూరి వెంకన్న, మందా సైదులు రావు గౌతమ్, ప్రిన్సిపాల్ ఎల్. రంజిత, నవీన్ కుమార్, సోమయ్య, నామిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూటీఎస్ సభ్యత్వ నమోదును సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పులిపాటి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు రవినాయక్ నాయకులు సర్నాల వెంకన్నయాదవ్, పులిజాల విష్ణుకుమార్, మెండె వెంకట్, కొప్పోజు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీశ్ పాల్గొన్నారు.

పుస్తకాలవిష్కరణ

పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ ఉపేందర్, అధ్యాపకులు

రామగిరి, జూలై 30: నల్లగొండ ఎన్‌జీ కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్ రచించిన ఉన్నత విద్య పుస్తకాలను మంగళవారం కళాశాలలోని తన చాంబర్‌లో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు ఆవిష్కరించారు.

అనంతరం దుర్గాప్రసాద్‌ను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ వెంపటి శ్రీనివాస్, సీఈఓ బి.నాగరాజు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి ఎస్ఐగా క్రాంతికుమార్

బాధ్యతలు స్వీకరిస్తున్న క్రాంతికుమార్

నార్కట్‌పల్లి, జూలై 30: నార్కట్‌పల్లి ఎస్ఐగా క్రాంతికుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ డీటీసీ నుంచి బదిలీపై నార్కట్‌పల్లికి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు నార్కట్‌పల్లిఎస్ఐగా విధుల్లో అంతిరెడ్డిని ఎస్పీ కార్యాలయానికి వీఆర్‌గా అటాచ్ చేశారు.

బీసీలకు చట్ట సభల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

దేవరకొండలో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

చందంపేట(దేవరకొండ), జూలై 30 :బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దేవరకొండలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో మంగళవారం బీసీ కుల, జన గణన, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెంపుపై అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను కులాల వారిగ లెక్కించి సంఖ్యను చెప్పకుండా రాజకీయ, సామాజిక, ఆర్థికంగా ఎదుగకుండా తొక్కి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఏకుల రాజరావు, రామవత్ లాలునాయక్, నక్క వెంకటేశ్‌యాదవ్, వస్కుల కృష్ణయ్య, జ్యోతి బాస్, ఆంజనేయులు, కొండ లలిత, భాస్కర చారి, అంకం చంద్రమౌళి, పగడిమర్రి సత్యమూర్తి పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

ధర్నా చేస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు

నల్లగొండ రూరల్,జూలై 30: బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారంకలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. వంద రోజుల్లో బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ధర్నాలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్, జాతీయ కార్యవర్గ సభ్యులు రమేశ్, పిట్టల శ్రీనివాస్, నాయకులు పాలకూరి రవి గౌడ్, ఏడుకొండల హరి, రాములు , కాశమ్మ, తారలు పాల్గొన్నారు.

జిల్లాలో రెండో విడుత రుణమాఫీ రూ.503 కోట్లు

- 43వేల మంది రైతులు.. 50వేల బ్యాంకు ఖాతాలు
- కలెక్టర్ నారాయణ రెడ్డి



రైతుకు రుణమాఫీ చెక్కును అందిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ, జూలై 30 : రైతు రుణమాఫీలో భాగంగా రెండో విడుతగా నల్లగొండ జిల్లాలో 43,130 మంది రైతులకు సంబంధించి రూ.503.89 కోట్లు మాఫీ అవుతున్నట్లు కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో మంగళవారం రుణ మాఫీ నిధులు విడుదల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మొత్తం ఆయా రైతులకు సంబంధించి 50,405 బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు తెలిపారు. మొదటి విడుతలో జిల్లాలో లక్ష రూపాయల రుణం ఉన్న 78,757 మంది రైతులకు సంబంధించి 83,121 బ్యాంకు ఖాతాల్లో రూ.481.63 కోట్లు మాఫీ చేశారని చెప్పారు. రూ.రెండు లక్షల రుణం ఉన్న రైతులకు ఆగస్టులో మాఫీ కానున్నట్లు తెలిపారు. మొదటి విడుతలో కొంత మందికి సాంకేతిక కారణాలతో రూ.16 కోట్ల రుణమాఫీ జరుగలేదన్నారు. రెండో విడుత రుణమాఫీ సైతం పకడ్బందీగా జరుగుతున్నదా లేదా అనేది వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు పర్యవేక్షణ చేయాలని, వ్యవసాయ కార్యాలయాల్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బ్యాంకుల్లో నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసి రైతుల ఖాతాలు చెక్ చేసి అప్‌డేట్ చేయాలన్నారు. అలాగే రైతులకు పంట రుణాలు ఎప్పటికప్పుడు రెన్యువల్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రుణమాఫీకి సంబంధించిన మోడల్ చెక్కును రైతులకు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ బొల్ల వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, డీఏఓ శ్రవణ్ కుమార్, మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి

ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల్లో మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నారాయణ రెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. తన ఛాంబర్‌లో మంగళవారం ఇరు శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మొదటగా ఎంపిక చేసిన ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని..ఆ తర్వాత వెంటనే తనకు తగిన నివేదిక అందజేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పూర్ణ చంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భారత సేవాశ్రమ సంఘం చేయూత

రామగిరి : భారత సేవాశ్రమ సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలోని కత్తాల్‌గూడతో పాటు పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అందజేసిన నోట్ బుక్స్ మంగళవారం కలెక్టర్ సి.నారాయణరెడ్డి విద్యార్థులకు అందించారు .కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, సంఘం కార్యదర్శి మునీశ్వరానంద స్వామి, ఎంఈఓ అరుంధతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టైఫాయిడ్‌తో బాలుడి మృతి

మస్తాన్ వలీ(ఫైల్)

నందికొండ, జూలై 30 : టైఫాయిడ్‌తో బాలుడు మృతి చెందిన ఘటన నందికొండలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హిల్‌కాలనీకి చెందిన మస్తాన్‌వలీ (14)రెండ్రోజులుగా టైఫాయిడ్ జ్వరం రావడంతో తల్లిదండ్రులు స్థానిక కమలా నెహ్రూ ఏరియా దవాఖానలో చికిత్స అందిస్తున్నారు. మంగళవారం తెల్లవారు జామున జ్వరం అధికం కావడంతో మెరుగైన వైద్యం కోసం నల్లగొండ జిల్లా దవాఖానకు తరలిస్తుండగా మార్గం మధ్య లో మరణించాడు. మస్తాన్ వలీ హిల్‌కాలనీ సెయింట్ జోసఫ్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. మస్తాన్ వలీ మృతికిపాఠశాల యాజమాన్యం మంగళవారం సెలవు ప్రకటించారు.

మూత్రశాలల నిర్మాణానికి స్థల పరిశీలన

మునుగోడు, జూలై 30 : వన మహోత్సవంలో భాగంగా మునుగోడు జడ్పీ ఉన్నత పాఠశాలను ఈ నెల 11న స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో సరిపడా మూత్రశాలల లేవని, సాం స్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వేదిక కావాలని కోరారు. దాంతో ఎమ్మెల్యే వెంటనే స్థలాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ డీఈ నాగేశ్వర్‌రావు, ఏఈ సతీశ్‌రెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం పాఠశాల ఆవరణలో మూత్రశాలలకు, స్టేజీ నిర్మాణాలకు స్థలం గుర్తించారు. త్వరలో నిర్మాణాలను చేపడుతామని తెలిపారు. అధికారుల వెంట స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిడమనూరు, జూలై 30 : నిడమనూరు మండల కేంద్రంతో పాటు బంకాపురం ఫీడర్, వెంకట్ నగర్ నందు బుధవారం ఉదయం 6 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పి.వెంకటేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకట్ నగర్ వద్ద 400 కేవీ కొత్త లైన్ ఏర్పాటు చేస్తున్నందు, నిడమనూరు వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, బంకాపురం, వెనిగండ్ల, రాజన్న గూడెం, మార్లగడ్డ తండా గ్రామాలకు ఉదయం 6 నుంచి 11 గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ముగిసిన శైవాగమ సదస్సు

నార్కట్‌పల్లి, జూలై 30 : మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ శైవాగమ సదస్సు మంగళవారంతో ముగిసింది. శైవాగమ దివ్య వైభవం గురించి అర్చకులు వివిధ కోణాల ద్వారా ప్రవచనాలు చదివి వినిపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ హరిహరపంచ్, దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్, అర్చకులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లను విస్మరించడం సరికాదు : బీఆర్ఎస్‌వీ



సమావేశంలో మాట్లాడుతున్న బొమ్మరబోయిన నాగార్జున

నల్లగొండ, జూలై 30: గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల, సంక్షేమ హాస్టళ్లకు ఎంతో ప్రాధాన్యత ఇస్తే ప్రస్తుత ప్రభుత్వం మాత్రం పట్టించుకోకుండా విస్మరించడం సరికాదని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున అన్నారు. స్థానిక ఎన్‌జీ కళాశాలలోమంగళవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గురుకుల విద్యార్థులకు గత ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.1.30 లక్షలు వెచ్చించి వసతితో పాటు నాణ్యమైన భోజనం అందిస్తే కాంగ్రెస్ సర్కార్ మాత్రం విద్యార్థుల పట్ల కనీసం శ్రద్ధ చూపకపోవడంతో ఏడు నెలల కాలంలోనే 18 విద్యార్థులు పలు కారణాలతో మృత్యువాత పడ్డట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత సీఎం కేసీఆర్ బడ్జెట్‌లో విద్యకై పెద్దపీట వేస్తే ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఏడు శాతం మాత్రమే నిధులు కేటాయించిందని విమర్శించారు. తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించడంతో పాటు గురుకుల, సంక్షేమ వసతి గృహాల్లో వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌వీ నేతలు మేడబోయిన వెంకన్న యాదవ్, నవీన్ కుమార్, శంకర్, లింగస్వామి, రమేశ్, సతీశ్ కుమార్, విజయ్, దయాకర్, అజయ్, రామచంద్ర మూర్తి పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

కరపత్రం ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

నల్లగొండ రూరల్, జూలై 30: కుల గణన చేపట్టాలని, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ,ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని, మరో 14 డిమాండ్లతో ఆగస్టు 6,7న ఛలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో మంగళవారం పూలే విగ్రహం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సంఘాల ప్రతినిధులు మునాస్ ప్రసన్న, గుండు వెంకటేశ్వర్లు, సతీశ్, నాగరాజు గౌడ్, రమేశ్, యా దగిరి, భరత్, సింగం శంకరయ్య, తిరుపతి, క్రాంతి , సురేశ్, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

తపాలాశాఖ పథకాలపై అవగాహన

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న నల్లగొండ సౌత్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రమేశ్

మునుగోడు, జూలై 30: తపాలా శాఖ పలు రకాల లాభదాయక పొదుపు సేవింగ్స్ పథకాలు, ఇన్సూరెన్స్ పథకాలు ప్రవేశపెట్టందని వీటిని గ్రామీణ ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ సౌత్ సబ్‌డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రమేశ్ కోరారు. తపాలా శాఖ సామాజిక అభివృద్ధి పై మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.అధిక వడ్డీని, పొదుపు పథకాలు, ఇన్సూరెన్స్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలోమాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,సబ్‌పోస్టాఫీస్ మాస్టర్ పి.రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

సంపాదనలో కొంత భాగం సేవకు వినియోగించాలి

- మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

మిర్యాలగూడ, జూలై 30: ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగం సేవకు వినియోగించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా పట్టణంలో పేదలకు, పెయింటర్స్‌కు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, ఘట్టమనేని బాబురావు, లయన్స్ క్లబ్ సభ్యులు లింగయ్య, మల్లారెడ్డి, బీఎం. నాయుడు,వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

- శాలిగౌరారం: వల్లాల మోడల్‌స్కూల్, శాలిగౌరారంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. గురజాల గ్రామానికి చెందిన ఆలకుంట్ల తిరుమలేశ్ సహకారంతో విద్యార్థులకు శిక్షా సప్తాహ్ 7వ రోజు తిథి భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో క్లబ్ పాస్ట్ జోన్ చైర్మన్ ఎర్ర భంభులింగారెడ్డి,బుడిగె శ్రీనివాస్, డెంకల సత్యనారాయణ, భిక్షం ఉన్నారు.
- నిడమనూరు : నిడమనూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ జోన్ బాధ్యులు చేకూరి హనుమంతరావు, సభ్యులు చిత్రం అశోక్, ఉన్నం చిన్నవీరయ్య, కాసోజు తిరుపతాచారి, మేకా సత్తిబాబు, నేతాల వెంకటేశ్వర్లు తదితరులున్నారు.
- నకిరేకల్ : నకిరేకల్ ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు మంగళవారం నవ్య క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. చాప్టర్ ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డి, డీసీ సూర్యకుమార్, డిసి ఎన్ రామ్మోహన్‌రావు, యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారం ఎంపీడీఓగా జ్యోతిలక్ష్మి

శాలిగౌరారం, జూలై 30 : శాలిగౌరారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జ్యోతిలక్ష్మి బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన లక్ష్యయ్య పదవి విరమణ పొందారు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం నుంచి శాలిగౌరారం ఎంపీడీఓగా బదిలీపై రానున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సుందరయ్య తెలిపారు.

ముస్లిం మతపెద్దలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ, జూలై 30: నియోజకవర్గ అభివృద్ధి కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం 'నేను నా మిర్యాలగూడ' కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలకు నియోజకవర్గ ముస్లింలు సహాయ, సహకారాలు అందించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. పట్టణంలోని మసీద్ అర్ఫాత్‌లో ముస్లింలు మత పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ, వన మహోత్సవంలో కూడా భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా పలువురు మత పెద్దలు మాట్లాడుతూ ఆగస్టు 11న తమవంతుగా అవంతీపురం ఈద్గా వద్ద 2 వేల మొక్కలను నాటుతామని అన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించద్దు

మండలంలోని అవంతీపురం మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం సంత సందర్భంగా ఆయన మార్కెట్ యార్డును సందర్శించి మాట్లాడారు. వారంలో రెండు సార్లు మంగళవారం, శనివారం జరిగే సంతలకు రైతులు, వ్యాపారులు ఆయా ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వస్తుంటారని వారికి ఇబ్బందుల లేకుండా తాగునీటితో పాటు అన్ని వసతులు కల్పించాలన్నారు.

ఎన్ఎంఆర్‌లను పర్మినెంట్ చేయాలని వినతి

ఎన్ఎస్పీ ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్‌ల సమస్యలను పరిష్కరించాలని, పర్మినెంట్ చేయాలని ఎడమకాల్వ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్ఎంఆర్‌లు మంగళవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, రాములు, మూర్తుజా, మహేబాలి, నాగేశ్వర్‌రావు, నర్సయ్య, గోవింద్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న 13 మందికి రిమాండ్

- రెండు కిలోల గంజాయి స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, జూలై 30: మిర్యాలగూడ పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న 13 మంది ముఠాను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన చెల్లా శివనాగరాజు, మంజుల లక్ష్మి, దుర్గారావు ఒడిశాలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి కొంత లాభం చూసుకొని మిర్యాలగూడకు చెందిన షేక్ సమీర్, సిరిపాటి రవీందర్, దుద్దుడుకు అంజి, చెలిమండ్ల సుభాశ్, ధీరావత్ ఉపేందర్, మీసాల ప్రవీణ్‌కుమార్, తరుణ్, సమీర్, శివాజి, బిహార్ రాష్ట్రానికి చెందిన యాదాద్రి పవర్ ప్లాంట్‌లో పనిచేసే లాలుకుమార్‌యాదవ్‌కు విక్రయిస్తున్నారు. వీరంతా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ వద్దగల చెట్ల పొదల వద్ద విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో 13 మందిని అదుపులోకి విచారించినట్లు చెప్పారు. నేరం ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు. వారి నుంచి రెండు కిలోల గంజాయి(సుమారు రూ.26వేలు), ఐదు సెల్‌ఫోన్లు, రూ.3,500నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 13 మందిని కోర్టులో రిమాండ్ చేసినట్లు వివరించారు. సమావేశంలో రూరల్ సీఐ వీరబాబు, ఎస్ఐలు నరేశ్, విజయ్‌కుమార్, ఏఎస్ఐలు యాదగిరి, రాములునాయక్, ఉమాపతిరావు, సిబ్బంది ఉన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- సీఐ ధనుంజయగౌడ్

కొండమల్లేపల్లి : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ ధనుంజయగౌడ్

కొండమల్లేపల్లి/ పెద్ద అడిశర్లపల్లి, జూలై 30 :విద్యార్థులు డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీఐ ధనుంజయగౌడ్, ఎస్ఐ రాంమ్మూర్తి అన్నారు. కొండమల్లేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, పెద్దఅడిశర్లపల్లి ఆదర్శపాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు డ్రగ్స్‌పై,మత్తు పద